***RELEASED FROM***

***CPI(M) state office***

H.No. 27-28-12, CPI(M) State Committee Office

Yamalavari Street, Governor Pet, Vijayawada -2

☎ 0866 - 2577202

E-mail: cpimap@gmail.com

# CPI - CPI(M)

**ప్రచురణార్థం/ ప్రసారార్థం:**

**విజయవాడ,**

**తేది : 11 జూలై, 2018.**

సిపిఐ – సిపిఐ(యం) పార్టీల సమావేశం ఈరోజు కాట్రగడ్డ శ్రీనివాసరావు భవనం (సిపియం రాష్ట్ర కార్యాలయం)లో జరిగింది. సమావేశం ఈ క్రింది ప్రకటనను విడుదల చేసింది.

కమ్యూనిస్టులపై తెలుగుదేశం ఎంపీ జె.సి.దివాకర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను సమావేశం తీవ్రంగా ఖండించింది. బాధ్యతాయుతమైన స్థానంలో వుండి చేసిన ఆరోపణలు రుజువు చేయాలి, లేకపోతే క్షమాపణ చెప్పాలని సమావేశం డిమాండ్ చేస్తున్నది. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు సాగిస్తున్న కమ్యూనిస్టులపై అధికార అహంకారంతో తెలుగుదేశం పార్టీ ఎంపీ చేసిన వ్యాఖ్యలకు టిడిపి అధినేత, ముఖ్యమంత్రి బాధ్యతవహించాలని, ప్రజలకు సమాధానం చెప్పాలని, లేకపోతే ప్రజలే తగు రీతిలో బుద్ధి చెబుతారని సమావేశం హెచ్చరించింది.

ప్రత్యేకహోదా, విభజన చట్టంలోని హామీల అమలు కోరుతూ రాష్ట్రంలోని వివిధ విద్యార్థి, యువజన సంఘాలు, ప్రజాసంఘాలు జూలై 25న తలపెట్టిన “మానవహారానికి” సమావేశం సంపూర్ణ సంఘీభావాన్ని ప్రకటించింది. ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని ప్రజలందరికీ సమావేశం విజ్ఞప్తి చేసింది.

ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలను, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) ఆధ్వర్యంలో విజయవాడలో తలపెట్టిన ధర్నాపై ప్రభుత్వం, పోలీసులు తీవ్ర నిర్బంధం ప్రయోగించడాన్ని సమావేశం తీవ్రంగా ఖండించింది. పాఠశాలలకు, ఇళ్ళకు వెళ్ళి ఉపాధ్యాయులను ముందస్తు అరెస్టులు చేయడం, టోల్‌గేట్ల వద్ద అడ్డగించడం, ధర్నాల్లో పాల్గొనబోమని ఉపాధ్యాయులతో బలవంతంగా పత్రాలపై సంతకాలు పెట్టించుకోవడం అప్రజాస్వామికమని సమావేశం ఖండించింది. వెంటనే ఉపాధ్యాయుల కోర్కెలను, ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని సమావేశం డిమాండ్ చేసింది.

ఈ సమావేశంలో సిపిఐ – సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శులు కె. రామకృష్ణ, పి.మధులతో పాటు సిపియం తరపున యం.ఏ.గఫూర్, వై.వెంకటేశ్వరరావు, వి.కృష్ణయ్య, దడాల సుబ్బారావు, యం.కృష్ణమూర్తి, సిహెచ్.బాబూరావు, సిపిఐ తరపున జె.వి.సత్యనారాయణ మూర్తి, జి.ఓబులేసు, రావుల వెంకయ్య, హరినాథరెడ్డిలు పాల్గొన్నారు.

**(జె. ప్రభాకర్)**

ఆఫీసు కార్యదర్శి

9490098433